



# రైతన్నల చెమట చుక్కల విలువ తెలుసు..

## కర్షకుడి కష్టం కండ్లారా చూశా..

## ఏఎంసీ చైర్ పర్సన్ పదవిని పవిత్రంగా భావిస్తా..

- మంత్రి అజయ్ అండతో ఖమ్మం మార్కెట్‌కు మరింత అభివృద్ధి సొగసులు అద్దుతాం..
- ఖమ్మం నగరాన్ని అద్భుతమైన శిల్పంలా మార్చిన ఘనత మంత్రి పువ్వాడదే
- మహిళా రైతుల్లో సాగుపై సరికొత్త ఆలోచనలకు రూపమిస్తాం..
- పాలకమండలి, ఏఎంసీ అధికారుల సహకారంతో ముందడుగు వేస్తాం..
- రైతన్నలకు సంక్షేమం పూర్తిస్థాయిలో అందేలా కృషిచేస్తాం..
- ఇక నుండి 58వ డివిజన్, ఖమ్మం ఏఎంసీ నాకు రెండు కండ్లు
- కెరటం మీడియా ఇంటర్వ్యూలో ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ డా.దోరెపల్లి శ్వేత




వనం నాగయ్య, కెరటం న్యూస్

'రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్టు చరిత్రలో లేదు.. అందుకే రైతన్నల పక్షాన మన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా దేశంలో మరెక్కడా లేని విధంగా రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, రైతులకు 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో బృహత్తర సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారు..నేనూ రైతు బిడ్డనే, పూర్తిగా రైతు కుటుంబం నుండే వచ్చాను.. రైతన్నల చెమట చుక్కల విలువ తెలుసు...తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా రైతుల సేవలో విరాజిల్లుతున్న ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ పదవిని అత్యంత పవిత్రంగా భావిస్తా...'

అని ఖమ్మం మార్కెట్ చైర్‌పర్సన్ 58వ డివిజన్ ఫైర్ బ్రాండ్ కార్పొరేటర్‌గా పేరున్న డా. దోరెపల్లి శ్వేత స్పష్టం చేశారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం నగరాన్ని సుందర శిల్పంలా మార్చిన పరిపాలన చూస్తుంటే ఎవరికైనా గర్వంగా ఉంటుందనీ, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అండతో ఖమ్మం మార్కెట్‌ను మరింతగా అభివృద్ధి పథాన నడిపించేందుకు కృషిచేస్తానని చైర్‌పర్సన్ డా.దోరెపల్లి శ్వేత అన్నారు. తనకు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మార్కెట్‌కు







## • రైతన్నల కష్టం కండ్లారా చూశాను... •

వచ్చే అన్నదాతలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఖమ్మం మార్కెట్ పరిధిలోని మహిళా రైతులకు ప్రత్యేక కార్యాచరణతో వారిలోని నైపుణ్యానికి పెద్దపీట వేసి వారి ఆలోచనలకు సరికొత్త రూపం ఇస్తామని అన్నారు. పాలకమండలి సభ్యులు, ఏఎంసీ అధికారుల పరస్పర సహకారంతో మార్కెట్‌ను అభివృద్ధి పధాన నడిపిస్తామన్నారు. ఇకనుండి తాను ప్రాతినిథ్యం వహిస్తున్న 58వ డివిజన్‌తో పాటు ఖమ్మం మార్కెట్ రెండు కండ్లలా భావిస్తానని అన్నారు. సీఎం కేసీఆర్ సారధ్యంలో  జాతీయ స్థాయిలో ఇటీవల రైతు రాజ్యమే ప్రధాన ఎజెండా టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్ పార్టీగా అవతరించిన తరువాత ఖమ్మం మార్కెట్‌కు మొట్టమెదటి మహిళా చైర్‌పర్సన్‌గా తనకు అవకాశం ఇవ్వడం గొప్ప వరమని  డా.శ్వేత హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి1న ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్న వేళ ఇందుకు సంబంధించి ఆమె కెరటం న్యూస్‌కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె వెల్లడిరచిన వివరాలు ఆమె మాటల్లోనే...

### అభివృద్ధికి ఐకాన్ మంత్రి పువ్వాడ స్ఫూర్తితో ముందడుగు వేస్తాం..

ఒకప్పుడు అస్తవ్యస్తంగా ఉన్న ఖమ్మం నగరాన్ని తళతళ మెరిసే అద్దంలా, వజ్రపు తునకలా మార్చి అభివృద్ధికి ఐకాన్‌గా నిలిచిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్ఫూర్తితో తాము రాజకీయాలను ఇష్టపడతామని డా.దోరెపల్లి శ్వేత అన్నారు. నేడు అన్ని రంగాల్లో ఖమ్మం నగరం తెలంగాణకే మణిహారంలా విరాజిల్లుతోందనీ, ప్రధానంగా నూతన బస్టాండ్, ఐటీ హబ్, లకారం పార్కు, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ, అధునాతల పద్దతుల్లో స్మశానవాటికలు, ఇంటింటికీ తాగునీరు, నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం, ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్, వెజ్ నాన్‌వెజ్ మార్కెట్లు, తదితర అభివృద్ధి పథకాలను చూస్తే ఇలాంటి నాయకుడు ఉండటం ఖమ్మం ప్రజలు చేసుకున్న అదృష్టమని పిస్తుందని శ్వేత చెప్పారు. ఒక నగరాన్ని ఇలా కూడా చెయ్యొచ్చాని ఆశ్చర్యపడేలా చేసిన ఘనత మంత్రి పువ్వాడదేనన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల ప్రతినిధులు, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు,  ఖమ్మం వచ్చి నగరాభివృద్ధిని చూసి ప్రశంసలు కురిపించడం మనందరికీ గర్వకారణమని అన్నారు. అందుకే తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం

మాది రైతు కుటుంబమే..మా తాత ముత్తాతల కాలం నుండీ వ్యవసాయ కుటుంబమే.. మా కుటుంబం అన్ని రకాల పంటలూ పండిరచారు. ఆరుగాలం కష్టపడి పంట పండిరచిన రైతులు వారి పిల్లల చదువులకు, ఇంట్లో ఖర్చులకు, పండుగలకు, పబ్బాలకు ఖర్చులు భరించలేక  రైతులు పడే కష్టం కండ్లారా చూశా.. ఒక్కోసారి రైతుల ఆవేదన చూస్తే గుండె బరువెక్కుతుంది..దేశానికి అన్నంపెట్టే అన్నదాతల ఇండ్లలో ఎప్పుడూ కష్టాలు, కడగండ్లు ఉండ కూడదు.. అందుకే నాకు చేతన్నెనంత వరకూ ఖమ్మం మార్కెట్‌కు వచ్చే రైతులకు అండగా నిలుస్తా..వారి సంక్షేమం కోసం కృషిచేస్తా.. ఏఎంసీ  చైర్‌పర్సన్ పదవిని పవిత్రంగా భావిస్తా..మంత్రి పువ్వాడ అజయ్ స్ఫూర్తి, అండ దండలతో మార్కెట్‌ను రాష్ట్రంలో అగ్రపథాన నిలిపేందుకు కృషిచేస్తాం.. ఖమ్మం జిల్లా ఎన్నో చారిత్రక ఉద్యమాలకు, పోరాటకు శ్రీకారం చుట్టిన జిల్లా..ఇలాంటి జిల్లాలోని రైతులకు సేవ చేసే అవకాశం కల్పించిన మంత్రి అజయ్‌కుమార్‌కి, సీఎం కేసీఆర్‌కి, వ్యవ సాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. వారు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా, వారిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అన్నదాతలకు అండగా నిలుస్తాం. మార్కెట్‌ను మరింత అభివృద్ధిలో నిలుపుతామని చైర్‌పర్సన్ డా. దోరెపల్లి శ్వేత అన్నారు.







చేసకుని ఏఎంసీ చైర్‌పర్సన్ పదవికి వన్నె తెస్తానని డా.శ్వేత హామీ ఇచ్చారు.

## వాణిజ్యపంటల రాజధానిగా విరాజిల్లుతున్న ఖమ్మం

రాజకీయంగా, సామాజికంగా ఎంతో చైతన్య వంతమైన ఖమ్మం జిల్లా మరో వైపు ఆహార, వాణిజ్య పంటలకు రాజధానిగా కూడా విరాజిల్లుతోందని ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ శ్వేత అన్నారు. గడిచిన వానా కాలంలో జిల్లా వ్యాప్తంగా 7,03,975ఎకాల్లో పంటలు సాగయ్యాయని తెలిపారు. వాటిలో ప్రధానంగా 2,89,899 ఎకరాల్లో వరి పంట సాగుచేశారన్నారు. ఆ తరువాత 2,21,743 ఎకరాల్లో పత్తి పంట, 69,393 ఎకరాల్లో మిర్చి సాగుచేశారని అన్నారు. ఇవిగాక ఉద్యాన పంటలుగా 31,114ఎకరాల్లో మామిడి, 30,351 ఎకరాల్లో సుబాబుల్, 9,686ఎకరాల్లో ఆయిల్‌పామ్,తో పాటు మొత్తం 1,58,551ఎకరాల్లో ఉద్యాన పంటలకు రాజధా నిగా ఖమ్మం జిల్లా ఉందన్నారు. ప్రస్తుత రబీలో ఇప్పటికే 2,12,000 ఎకరాల్లో పంటలు సాగుచేశారనీ, మరో రెండు లక్షల వరకూ సగయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో పాలేరు రిజర్వాయర్, వైరా రిజర్వాయర్, లంకాసాగర్, తదితర ప్రాజెక్టులు రైతుల పాలిట వరప్రధాయనిగా ఉన్నాయని అన్నారు.



**తొలి ప్రయత్నంలోనే సంచలన విజయం...**

దోరెపల్లి శ్రీనివాస్, జయ దంపతులకు కలిగిన ఇద్దరు సంతానంలో పెద్ద కూతురు డా.శ్వేత కాగా రెండో కూతురు శృతి. పదో తరగతి వరకూ ఖమ్మంలోని నిర్మల్ హృదయ్ స్కూల్‌లో చదువుకున్న శ్వేత, ఇంటర్‌ను గుంటూరు వికాస్ కాలేజీలో బైపీసీ చదివారు. అనంతరం ఖమ్మం మమత హాస్పిటల్‌లో బీడీఎస్‌ను పూర్తిచేశారు. 2009లో సీహెచ్ సోమశేఖర్‌తో వివాహం కాగా డా.శ్వేత, సోమశేఖర్ దంపతులకు యోగిత (11ఏండ్లు) ముద్దుల కూతురు ఉన్నారు. కాగా తను మొదటిగా కొర్పొరేటర్‌గా పోటీ చేసి తొలి ప్రయత్నంలోనే సంచలన విజయం సాధించారు. ఈ క్రమంలోనే తాను గెలిచిన వార్డులో అన్ని రకాల అభివృద్ధికి బాటలు వేసి ఖమ్మం కార్పొరేటర్లలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధత, ముక్కుసూటితనం, అన్నింటికన్నా మిన్నగా చెప్పిన మాటను నిలబెట్టుకోవడం తదితర విలువలు డా.శ్వేతకు ఒక గుర్తింపును తీసుకొచ్చాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి పువ్వాడ సారధ్యంలో ఆమెకు ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 58వ డివిజన్‌కు పోటీచేసే అవకాశం వచ్చింది. తాను ఎన్నికల్లో పోటీలో నిలిచిన రెండో ప్రయత్నంలోనూ అందరి అంచనాలు తలకిందులు చేస్తూ మరో మారు సంచలన విజయాన్ని నమోదు చేశారు.



## 58వ డివిజన్ ప్రజల మనసు గెలిచిన శ్వేత..

58వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిచిన తరువాత డా.శ్వేత ఇప్పటికే అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానంగా 58వ జీఓ కింద 150మందికి రెగ్యులరైజేషన్ చేయించి డివిజన్ ప్రజల మనసు గెలుచుకు న్నారు. ప్రత్యేకంగా సబ్‌స్టేషన్‌నిర్మాణం, కండ్లు మిరిమిట్లు గొలిపేలా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, పూర్తిగా డ్రై ఏరియాగా పేరున్న రమణగుట్ట, తదితర ప్రాంతాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటింటికీ తాగునీటి పథకం మిషన్ భగీరథ ద్వారా 450ఇండ్లకు కనెక్షన్లు, ఇంటి నెంబర్లు లేనివారికి కూడా తాగునీరు అందించారు. గుట్టలురాళ్లున్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, సుమారు రూ.1.50కోట్లతో రహదారుల నిర్మాణం, జనరల్ ఫండ్ రూ.80లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఇలా తను గెలుపొందిన రెండో సారే ప్రజలకు మరింత చేరువై తనకంటూ ప్రత్యకతను చాటుకున్నారు. అందుకే రాజకీయాలంటే అంత సులువుకాదనీ, అనుక్షణం పెద్ద టాస్క్ అనీ, నిత్యం ప్రజల్లో ఉండి, వారి బాగోగులు చూస్తున్న వారినే ప్రజలు ఆదరిస్తారని శ్వేత తెలిపారు.





